# రక్షాబంధనము

చిల్లరిగె స్వరాజ్యలక్ష్మి

★

దిక్కులేనివారికి దేవుడే దిక్కుగదా? స్వామి కార్యతత్పరుడై యొక్కవోని ధైర్యసాహసములతో ముందునకు సాగిపోవుచున్న బన్నీగానికి భగవంతుడొక మంచి యవకాశము కల్పించెను. 'బిచుహా' పోటు తిని అరచి గోలచేసిన తురక కాని ఏడుపుతో సమీపస్థులైన తురక సైనికులకు నిద్రాభంగమయినది.

ఎక్కడ? ఏమి? ఏమి జరిగినదో! అని పలు దెసల పరికింపజొచ్చిరి. కొందరు మశాల్చీలు వెలిగించి చేతపట్టుకొని ఏమి జరుగుచున్నదో చూతమని 'వెతుకజొచ్చిరి ఒక తురక రౌతు బలిష్టమయిన నల్లగుఱ్ఱము నెక్కినవాడు, దివ్యాంబరాభరణభూషితుడునయి భటులను ఇటురండు అటు పొండని ఆజ్ఞలనిడుచు అటు నిటు స్వారి చేయుచుండెను.

కఠినశిలాకంటకమయమైన కాంతారప్రదేశమున నీ గుఱ్ఱముపై పోవుట ప్రయోజనరహితమే కాక బహుకష్టసాధ్యమయ్యెను. కాబట్టి తురక రౌతు ఉద్రేకముగానున్న తన గుఱ్ఱమును అనుచరునికి అప్పగించి తాను నడచివెళ్లెను. గుఱ్ఱమా బుడుతని, లక్ష్యపెట్టక చిక్కులు పెట్టుచున్నది.

ఆ సమీపమందే నిలువబడి బన్నీడు చిత్రము చూచుచున్నాడు. బుడుతడు బన్నీగానిం జూచి "నీకు కళ్లు కనపడుటలేదా? నన్ను ముప్పతిప్పలు పెట్టి ఈ గుఱ్ఱము మూడుచెరువుల నీళ్లు త్రాగించుచున్నది గదా?

"చూస్తూ బొమ్మలాగు అలా నిలబడకపోతే, నాకు కాస్త సాయముచేయరాదా?" అని బన్నీని తోడుపిలచెను. "ఇంతకంటేనా! నీకు సాయము చేయుటకంటె నాకు కావలసినదేమిటి!" అనుచు బన్నీడా గుఱ్ఱపు కళ్లెము చేతబట్టి "అదుగో నువ్వు అక్కడ రాతిమీద కూర్చో! కావలసినంతసేపు నీ గుఱ్ఱాన్ని నేను పట్టుకుంటాను. నాకు మాత్రం మంచి ఈనాం తెచ్చిపెట్టు" అనెను. ఆ బుడుతడు పరమబద్ధకుడు.

గుఱ్ఱము చేయి వదలినదనీ సంతోషించి రాతిమీద పదిలముగా కూర్చుండెను.

గుఱ్ఱము తన చేతికందినదే తడవుగా బన్నీడు దానిని మెల్లగా చేతులతో తట్టి రికాబులో కాలు పెట్టుచుండగనే నేర్పుగా మీదికెగిరి సుఖముగా జీనుమీద బ్రాలి చక్కగా కూర్చుండి స్వారీ చేయసాగెను. వీడెవడో గుఱ్ఱమెక్కి పారిపోవుచున్నాడు రండు రండని బుడుతడు కేకలువేసి అట్టహాసము చేసెను.

బన్నీడు దానికి లక్ష్యముచేయక అరికొండ వైపు గుఱ్ఱమును రెండు నిమిషములు నడిపించి పిమ్మట దౌడుతీయుచు రివ్వున పేఱుపారసాగెను. అపుడే చంద్రోదయమైనది. వెన్నెల వెలుగున వాడంత ప్రయాసములేకనే శిలాప్రదేశములు దాటిపోవుచుండెను అంతమటుకు సదుపాయముగనే యున్నది. కాని వీడు పారిపోవుచున్న సంగతి వెన్నెలలో పోయివుంది తురకలు చూడగలిగిరి.

వందమంది తురక రవుతులు హంబావుడిగా గుఱ్ఱములెక్కి బన్నీని వెంబడించిరి. కాని ప్రయోజనము లేకపోయినది. బన్నీడెక్కిన శ్యామాశ్వము బలిష్టమయినది. మంచి వడిగా పోవునది. రౌతు తేలికమనిషి కాబట్టి ఆ గుఱ్ఱము తూనీగ వలె ఎగిరిపోవుచుండెను.

* ఇంకా వుంది

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు_1

★

[ప్రచురణ . ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరమునకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు.


వాడు చూచుచుండగనే బన్నీ కొండ అరగడి దాటి వాయువేగముతో ఇసుకబయలు చేరెను. గోద్వారి అరికొండ రాజ్యములమధ్య ఇసుకబయలు విస్తారముగా వ్యాపించియున్నది. లోతుగల మహానదిపై పడవమీది యానమువలె బన్నీ ప్రయాణము తేలికగా సులువుగా శీఘ్రముగా సాగుచుండెను.

ఆ శ్యామాశ్వముపై హాయిగా నిండు దౌడు తీయుచు ఎంతదూరమైనను లక్ష్యముచేయక ఎగిరి పోవుచున్న బన్నీగాడు "నాకు సాటి ఎవరు? నావంటి రౌతులింక ఏరి?" అని మహోత్సాహముతో అరికొండ చేరుచుండెను. చూడగ డేగ మీద ఎక్కి ఎగిరిపోవుచున్నట్లు మహా శీఘ్రగామిగా జరుగుచున్న బన్నీని కూడముట్టుట సాధ్యము కాదని తురక లా ప్రయత్నమునుండి విరమించిరి.

అరికొండ ప్రభుని సూడికొండ-మరింత స్వచ్ఛముగా వాని ఎదుట పొడగట్టుచుండెను. ఏబది మైళ్ళు—ఏబది మైళ్ళ దూరమునందున్న తన గమ్యస్థానము క్రమక్రమముగా నలుబది, ముప్పది, ఇరువది, పది గొప్పున గంటగంటకు చేరవగుచున్నట్లు తోచుచుండెను. అప్పటికి గుఱ్ఱము మిక్కిలి అలసి పోయెను.

అయినను లక్ష్యముచేయక ఓర్పుతో రౌతు, గుఱ్ఱము, కూడ నెమ్మదిగా అరికొండపురద్వారము చేరుకొనిరి. నగరములోనికి ధాన్యములను కూరగాయలను తెచ్చు వ్యాపారులతో పాటు బన్నీ కూడ పురప్రవేశము చేయగలిగెను.

విలంబములేక వాని కోరిక ననుసరించి ద్వారపాలకులు వానికి రాజదర్శనము చేయించిరి. అరికొండ ప్రభువప్పుడు వేటప్రయత్నములోనుండెను.

వేటకుక్కలు, డేగలు, మృగయాప్రియులగు యోధులు వీరందరును చాలమంది యట సమావేశమై యుండిరి. వారందరిమధ్యను దీర్ఘకాయులగు క్షత్రియోత్తము లిరువురు మిక్కిలి మెఱయుచుండిరి. అరికొండ ప్రభువులగు ఉమేద్‌సింగు గారు వీరేనని భటులు అందొకరిని చూపి తెలియ చెప్పిరి.

బన్నీ డా ప్రభువును జేరవరిగి సాష్టాంగదండ ప్రమాణము లాచరించి, స్వర్ణకంకణమును వారి చేతి కందించి "మహాప్రభూ! గోద్వారు సంస్థాన ప్రభువైన మానిసింగ్ మహారాజావారి ఏకైక

పుత్రిక పన్నా కన్యకామణివారు ఏలినవారికి మిక్కిలి ప్రేమతో ఈ కనక కంకణమును కానుకగా నర్పించుకొన్నారు.

తురకదండు గోద్వారుకోటను చుట్టుముట్టినది. పన్నాబాయిగారును తండ్రి మాన్సింగ్ గారును కూడ కోటలో విధిలేక చెఱ నున్నట్లున్నారు. మీరెంత వేగముగా సేనలతో వెంచేసి వారిని విముక్తులంజేసిన నంత మేలు. ఈ ఆపత్సమయంలో ఈ స్వర్ణ కంకణబహుమానమును తాము దయతో స్వీకరించి విపత్సముద్రమున మునిగియున్న మమ్మందరిని నావ తెరగున రక్షింప రక్షాబంధ భాయిగా నుండ నంగీకరింపగలందులకై మేమెంతయు వేచుచున్నారము.

తడవు లేదు. కార్యము మించకుండ ఏలినవారు విజయము చేయవలయు"నని విన్నవించెను. విన్నపమాలించినంతనే ఉమేద్ సింగ్ మోమున నెన్నడు లేని వికాసము తొడచూపెను. నిరుపమాన సౌందర్యవతి పన్నాబాయి రత్నకంకణ మంపి తన్నిట్లు గౌరవించి కష్టదశ తెలుపకపంపి సాయము కోరుటచే తన జన్మ ధన్యమయినదని ఉమేద్ సింగు భావించుకొనెను.

"జలీమ్ సింగుజీ! మనకు మిక్కిలి అవసరమగు మరొక వేట తటస్థించినది. గోద్వారుకోటను ముట్టడించిన కఱకు తురకలను వేటాడి పన్నాబాయిగారిని మాన్సింగ్ గారిని రక్షింపవలయును" అనగానే జలీమ్ సింగు "అంతకంటే కావలసినదేమున్నది. మనమందరము కలసి వేటాడుదము. రణభేరి మ్రోయింప బంపుము" అనగా యోధులందరు నందుకు సన్నద్ధులగుచుండిరి.

ఉమేద్ సింగుగారు రాయబారి బన్నిని అశ్వ సహితముగా నెంతో యాదరించి చక్కని యాతిథ్యమిచ్చిరి. బన్ని తుష్టిగా భోజనము చేసిన తరువాత గతరాత్రి తాను చేసిన గమతులు, సాహస కృత్యములు చక్కగా సాభినయముతో అక్కడి వారందరికిని వివరించి చెప్పెను. వినినవారందరు కడుపు చెక్కలగునట్లు నవ్విరి.

వాని సమయోచితబుద్ధిని, ప్రజ్ఞను ప్రశంసించి వేనోళ్ళ కొనియాడిరి "తురకల కంట బాగా బుగ్గి కొట్టినావు. కార్యమాత్స్యమును చమత్కారముగా చేజిక్కించుకొన్నావు. కనుకనే ఇంత త్వరలో నింతపని చేయగలిగితివి. నిన్ను సేవకునిగా బడసిన గోద్వార్ ప్రభువులును, పన్నాకుమారియు నదృష్టవంతులు!" అని మెచ్చుకొనిరి.

అటు గోద్వారు కోటఎదుట గుజరాత్ నవాబు ఫిరోజిషా కూడ స్వయముగావచ్చి చేరుకొనెను. కోటగోడలు భేదించుట ఒకంతటకు సాధ్యము కాదని యోచించి, పడవుటి బుడతకీచు యోధుల వద్ద కొనిన ఫిరంగులు తెప్పించి, గుండ్లు ప్రేలించి, కోటగోడలు ధ్వంసముచేయవలెనని మొదట సంకల్పించెను.

చక్రములపై ఎక్కించి ఎడ్లబూన్చిన బండ్లపై ఫిరంగులిక్కడికి వచ్చుసరికి మూడు రోజులాలస్యమగుననియు, నీలోపల యితర హైందవ సేనలు మాన్సింగునకు తోడుగావచ్చుననియు కోటలో వారికి, క్రొత్తగా వచ్చువారికిని మధ్య గుజరాతీ తురకసేనలు అడకత్తెరలో వక్కవలె ఇరుకున బడిపోవలసివచ్చుననియు భయపడి మరునాడే గోడలో కెగబ్రాకవలసినదని గుజరాతీ నవాబు ఫిరోజిషావా సేనల కాజ్ఞయిచ్చెను.

దేశద్రోహు లెప్పుడును, ఎక్కడను ఉందురు. కోట వెలుపలికిగల దారుల మర్మముల నెఱిగిన ఒక హిందూద్రోహి తురక లిచ్చెదమన్న లంచమున కాసపడి బన్నిడు వెడలిన నాటిరాత్రియే కోటలో తురకలను ప్రవేశపెట్టుటకు మాటనీ ఇచ్చెను.

వాడు త్రాటినిచ్చెనను కోట గోడపైనుండి నేలకు జారవిడుతునని ఆశ గొలిపి ఒకానొక రహస్యపు దారిని బురుజు ఎక్కి కోటలో ప్రవేశించెను. కాని ఆ ద్రోహి చేయుచున్న కపటమును కావలివారు గ్రహించి వాని శిరస్సును ఒక్క వ్రేటుతో తాటిపండువలె నేల రాల్చి ఆ శిరస్సును తాటినిచ్చిన మెట్టునకు గట్టి దింపిరి. అది వచ్చుట చూచుకొని మన ఉపాయము పనిచేసినదని మరి నలుగురు తురకలు నిచ్చెన మెట్లెక్కిరి.

త్రాడు బరువెక్కిన సంగతి చూచుకొని కోటలోనివారు బురుజుమీదనే త్రాడు తెగకోసిరి. త్రాటితో కూడ తురకలు నలుగురును నేల గూలి చచ్చిరి. మఱునాడు కోట గోడల క్రింద కన్నములు, కందకములు త్రవ్వుకొనుటతో తెల్లవారినది.

స్వాతికానకై ముత్యపుచిప్పవలె కోటలోని వారందరును, అందుముఖ్యముగా పన్నాభాయియును, మాన్సింగు మహారాజా రును బన్నిగాని రాకకై క్షణమొక మహాయుగముగ నిరీక్షించుచుండిరి.

---

* ఆనందవాణి

ఆ రాత్రి అరికొండనుండి జరీపట్టుచీరలు, ముత్యాల హారములు పట్టుకొని ఉమేద్‌సింగు పంపిన శుభ సందేశముతో బన్నీగాడు క్షేమముగా గోద్వారు కోటలో ప్రవేశించెను.

ఆ వరకు బిక్కుబిక్కుమనుచున్న హిందువుల కందరకు ఉమేద్‌సింగు పంపిన అభయసందేశము ద్విగుణీకృతమగు ధైర్యోత్సాహముల గలుగ చేసె. పది మరియు జలీమ్‌సింగుగారు ఏబదిమంది క్షత్రియ యోధాగ్రేసరులతో, ఉమేద్‌సింగుతో కూడ గోద్వార్ రక్షణకు తోడు రానైయున్నాడన్న వార్త విననంతనే వారి ఆనంద మినుమడించెను.

ఈ ప్రభువు లిద్దరును ఐదువేలదండుతో తోడ్పడపోవుచుండిరి. గుజరాత్ నవాబు ఫిరోజిషా సేనలు అంతకు మూడింతలు- అనగా పదిహేను వేలకుపైన ఉన్నది. సూటిగా వెళ్ళి ఇంతటి తురక సేనతో తలపడి పోరాడుటకంటె ముట్టడించుచున్న తురకసేనకు కొంతదూరము ముందునుండి వారి ఆహారపదార్థము లందకుండను, సాయమునకు కొత్తసేనలు రాకుండను చేసి పోరుట మేలనిపించెను. గోద్వారు చుట్టునున్న ప్రదేశము వట్టిమరుభూమి.

అచట తినుటకు తిండి, త్రాగుటకు నీళ్లు దొరకవు. ముట్టడివేసిన తురకసేనలకు ఉన్న [illegible]లు సమస్తపదార్థములు గుజరాత్‌నుండి సరఫరా కావలసినదే కాబట్టి గుజరాత్ రాజధానియైన అహమ్మదాబాదునుండి గోద్వారునకు రాచబాటకు అడ్డముపడి ఫిరోజ్ సేనలకు ఏమియు నందకుండ అరికట్టుటకే ఉమేద్‌సింగు నిశ్చయించెను.

ఆ సమీపముననొక అశ్వస్థానమునవిడిసి అరికొండ సేనలు అనంతర కర్తవ్యమునుగూర్చి యోచించుచుండెను. అంతలోనే ఒక రాజపుత్ర రౌతొకడు తొందరగా వచ్చి "గుజరాత్ సేనల సాయమునకు బుడతకీచుల ఫిరంగులు బండ్లతో కొనికొని వచ్చుచున్నారు. అవి ఎంతోదూరములో లేవు కనుక మనము ఒక్కపెట్టున పడిన పక్షమున సులభముగా ఫిరంగులు మన వశము కాగలవని తెలియ వచ్చుచున్న"దని చెప్పెను. ఉమేద్‌సింగు ఆలస్యము చేయక తక్షణమే రెండువేలదండుతో ఫిరంగిబండ్లను పట్టుకొనుటకు ఎదురువెళ్ళి ఒకవుంతకు ఒకప్రక్క వేయిసైనికులను రెండవప్రక్క మరొక వేయిసైనికులను పొదలమాటున దాచియుంచెను

ఫిరంగిబండ్లు యీ పుంతమీదుగా రావలసియుండెను. ఫిరంగులకు ముందు రెండువందలమంది అశ్వికులు రక్షకులై పోవుచుండిరి. ఉమేద్‌సింగు వారిని ఏమనక నెమ్మదిగా పోనిచ్చెను. ఫిరంగి బండ్లు సరిగా నిట్టనట్టు పొంచియున్న అరికొండ సేనల మధ్యకు వచ్చుటతోడనే ఉమేద్‌సింగు పోరుటకు సైన్యమునకు ఉత్తరువొసంగెను. రాజపుత్రవీరుల విండ్లనుండి రివ్వురివ్వుమని బాణపరంపరలు వచ్చి గుజరాత్ యోధులపైని, బుడతకీచు ఉద్యోగులపైని వర్షము కురిసినట్లు తెగటార్చుచుండెను. కొందరు రాజపుత్రయోధులు శత్రువులపై తుపాకులు ప్రేల్చిరి. ఈ గుండ్లును అలుగులును ఎటునుండి వచ్చుచున్నవో తెలియక బుడతకీచులు కంగారుపడి గురుతులేకుండ ఎవరిపైనో తుపాకులు ప్రేల్చుచుండిరి. రాజపుత్రయోధుల దెబ్బలకు తాళలేక ఫిరంగిబండ్లకు పూన్చిన ఎడ్లు కట్లు తెంచుకొని వెఱ్ఱి ఎత్తినట్లు అటునిటు పరుగులిడుచు తురకభటులను బుడతకీచులను కొమ్ములతో పొడిచియు, కాళ్ళతో మట్టిమిట్టాడియు అపారనష్టము కలిగించుచుండెను.


ఇక పోరి లాభములేదని ఎడ్లు ఫిరంగులతో సహా తురకలును, బుడతకీచులును రాజపుత్రులకు పూర్తిగా చిక్కిపోయి లొంగిపోయిరి. ఫిరంగులు రాజపుత్రుల వశమగుట సంతోషమే గాని వాటితో వీరేమి చేయగలరు? వీరు వాటిని ప్రయోగించలేరు సరేగదా, దొంగఎద్దుకు టొంప గట్టినట్లు తేలికగా ఎక్కడకు కావలసిన నక్కడకు పోకుండా గుదిబండవలె పీడాకరమగును. కాబట్టి ఈ ఫిరంగులు తీసుకొనిపోయి సమీపముననున్న ఒక చెరువులో పారవైచిరి. తరువాత వశులైన శత్రు ఖైదీలను, వృషభములను తోలుకొని వారు వారి విడిదికి ఎప్పటియట్లు వచ్చి చేరిరి. ఉమేద్‌సింగు ఇట్లు తనవిడిది చేరు లోపలనే గోద్వారును చుట్టుముట్టిన తురకసేన-కొంత అరికొండ దండుపై పడ తెంచుచుండెను. గుజరాత్‌నుండి వచ్చుచున్న తురకదండు ఫిరంగులు గుజరాత్ సేనలను చేరక ముందే రాజపుత్రులడ్డుదూరి లంకించుకొనిరి.

ఫిరోజిషాకు శృంగభంగమయ్యెను. మూడు రోజులలో ముట్టడి ముగించి గోద్వారుకోటను

---

* వరస్త్రాణి *

# దచ్చిలో విదేశ మంత్రుల సమావేశం



పాల్గొన్న విదేశమంత్రులు (ఎడమవైపునుంచి కుడికి)— బెవిన్ (ఇంగ్లండు), బిడాల్ట్ (ఫ్రాన్సు), జోయిడ్ జెలర్ (నెదర్‌లెండ్సు), స్పాక్ (బెల్జియమ్), బేర్‌డుబాంగ్ (లక్సెంబర్గు)

పిరంగుల సాయముతో పట్టుకొందుమన్న బహాయులు కొట్టుకొనుచు మహోత్సాహముతోనున్న ఫిరోజషాకు ఈ దెబ్బతో నడుము విరిగినట్లయ్యెను వెనుకనుంచి ఉమేద్‌సింగు తురకదండుపై దంచుకొని వచ్చుచున్నాడు. ఇవన్నియు తెలిసికొనునప్పుడు తురకల గుండెలు బేజారగుచున్నవి తురక లిఖతుపడిన సంగతి శోకమంతటను మహా వేగమున వ్యాపించెను.

కత్తి చేతపట్టిన ప్రతి రాజపుత్రయోధుడును రాజపుత్రులకు తోడ్పడుటకు నాగోర ప్రాంతమునుండియు, ఇతర ప్రాంతములనుండియు ఇదరేచి, ముగ్గురేసి చొప్పున వచ్చి హిందువులకు తోడ్పడుచుండిరి. ఫిరోజిషాహా సంగతి అడుక తెరలోపడిన వక్కగతిగా నున్నది. ఆహారపదార్థములు తక్కిగి పోవుచున్నవి.

అలస్యమయిన కొలది పరిస్థితి విషమించుచున్నది గోద్వారుకోట ఎట్లయినను పట్టుకొనినచో అలోపల రాజపుత్రులు తమకై దాచుకొనిన గింజలు, ఇతర దినుసులు తన వక్కరకు రాగలవని గోద్వారుకోట సింహద్వారము ప్రక్కనున్న బురుజుక్రింద పెద్దగోయి త్రవ్వించి తుపాకిమందు దట్టించి నిప్పంటించి ప్రేల్చెను దానితో కోట గోడలో కొంతభాగము తునకలయ్యెను.

ఇట్లు బ్రద్దలయిన గోడముక్కల మీదుగా నెక్కుచు తురకలు 'అల్లాహో దీన్ దీన్' అని ఆవేశపూరిత వాక్యములతో రణగొణధ్వని చేయుచు బురుజున కెగబ్రాకజొచ్చిరి. కాని లోపలి వారు జాగ్రత్తగానుండి వారిని రానీయక తరిమి వేసిరి.

ఇట్లు బురుజుగోడలక్రింద పెద్ద గోతులు త్రవ్వి మందు దట్టించి పేల్చుటచే చాల ప్రమాదమున్నది గనుక అందు కవకాశ మీయకుండ ఉమేద్‌సింగు తన అశ్వికదళమును మోహరించి ముట్టడి వేయుచున్న తురకదండు వెనుకతట్టున నొక్కుమ్మడి వెంబడించి ఘోరముగా పోరసాగెను. జలిమ్ సింగును తన ఏబది వీరరాహుతులతో కోటచుట్టును తిరుగుచు ముట్టడి వలుచగనున్నచోట్ల శత్రువులను చించి చెండాడుచుండెను.

* ఆనంద వాణి

కొట్లు తుపాకులవలె రాజపుత్రయోధు లిట్లు కన్నుమని పడిపోవుచుండుటచేత కోటగోడల క్రింద కన్నములు త్రవ్వుటగాని మందు దట్టించి ముట్టించుటకుగాని సమయము చిక్కకుండెను. చిల్లర పోరాటములవల్ల ఏ పక్షమువారికిని ప్రయోజనము లేకపోయెను.

ఉమేద్‌సింగును, అతని సేనను చుట్టుకొట్టి నిరాటంకముగా భోజనసామగ్రులను తెచ్చికొనినగాని తురకసేనలు ఇక కొలది దినములలో మలమలమాడి చావవలసినదే. కాబట్టి కొంత దండును మాత్రమే కోట ముట్టడికి అట్టే పెట్టి ఫిరోజిషా తన సేనలో ముఖ్యభాగమును ఉమేద్‌సింగుతో పోరాటమునకంపెను.


తన కాల్బలములను మధ్య పెట్టి, అశ్వసేనల నటునిటు రక్షణకు నియోగించి, మధ్య ఏనుగుమీద కట్టిన అంబారీలో నవాబు తాను స్వయముగా నధిష్టించి సమరము చేయ నారంభించెను. తురక సేనలతో మూడింట నొకపాలు మాత్రమున్న రాజపుత్రసేన ముఖాముఖిగా ఎదిర్చి పోరాడినచో లాభములేదు గనుక ఓడి పారిపోవుచున్నట్లు నటించుచు వెనుకకు జరుగుచుండెను. తురకసేనల తాకుకు వీలయినంతవట్టుకు తురకలను రానిచ్చి ఒక్కసారిగా తుపాకిగుండ్లు ప్రేల్చియు, ధనుర్యంత్రములయిన శరపరంపరలను చిత్రజల్లుగతిగా కురిపించియు పోరి, రాజసేన పిమ్మట క్రమముతప్పక వెనుకంజవేయుచుండెను. ఇట్లు తురకదండును చాలవరకు ముందుకు నడిపించి గోద్వారకోటకు చాల దూరమునకు తెచ్చి నిలిపిరి. అప్పుడు ఉమేద్ సింగుని సేనలో నాలుగువేలమంది, జలీమ్ సింగు నాయకత్వముక్రింద కుడివేపు నగము మరలి మహమ్మదీయసేనల ఎడమపార్శ్వమునన్న అశ్వికదళముపై పిడుగులట్లు పడిరి.

వీరి ప్రతీక తాకులకు నాగలేక తురకరౌతులు పిరికిపందలవలె పలాయనమార్గ మవలంబించిరి. ఇట్లు జయముకాని ఉత్సాహముతో తురకల వెంటనంటి ఈటెలంగొని యుద్ధమునకు సిద్ధపడిన తురక భటులు పెబడమాచిరి. కాని రాజసేన వారిని తరుమలేకపోయిరి. ఇంతలో తురకసేనలు కుడి


జమ్మివారి

లివర్ క్యూర్

ఇది వాడిన పసిపిల్లలకు లివర్ వ్యాధుల భీతి ఉండదు.



తరుణము మించిన తప్ప, జమ్మివారి లివర్ క్యూరే పసిపిల్లల లివర్ వ్యాధులకు అమోఘనివారణి. ఇన్ని సంవత్సరాలలోనూ వేలానవేల పిల్లలు జయప్రదముగ వినియోగించ బడుటయే ఇందుకు నిదర్శనము.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు మైలాపూరు, మద్రాసు

(ఫోన్ నం 8139)

బెజవాడ, విజయనగరం, కలకత్తా, బొంబాయి, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి.

J. 235 Telugu

పార్శ్వమున గుఱ్ఱపు రౌతులు చుట్టుతిరిగి వీరిపై బడ తెంచిరి. జలీమ్‌సింగు తన ఏబదిమంది యోధులతో బ్రహ్మాండమయిన సమరము సాగించెను. వారి నరికట్టునంతలో రాజపుత్ర రౌతులు ప్రమాదము తప్పించుకొని గండము గడచి యావల బడిరి. కాని ఇట్లు చేయుటలో చాలమంది రాజపుత్ర రౌతులు చనిపోయిరి. ఉమేద్ సింగు ఒక వేయి అశ్వికులతో సూటిగా గోద్వారు కోట సింహద్వారమునకు వెడలివచ్చుచుండెను.

ఈసేన ఇటు వచ్చుటలో రేగిన ధూళిని గోద్వారు గవాక్షమునుండి చూచుచున్న పన్నా మొదలగు స్త్రీలును, పురుషులును ఈ ధూళి యేమి? ఈసేన ఏమి? మనవాళ్లదా? లేక తురకలదా? అని తత్తరపడుచు దృష్టులనటే జాగ్రత్తగా బఱపుచుండిరి... 'అమ్మయ్య అవిగో అవి మనవాళ్లవే. సందేహమేమి? అదిగో, అది ఉమేద్ సింగు హయరాజము. అల్లవే రాజపుత్రపతాకములు' అని ఒండొరులతో చెప్పుకొనుచుండిరి. వారికి ధైర్యము కలిగినది. ఉమేద్ సింగు సింహద్వారము ఎదుటకువచ్చి కొంతసేపు ఆగెను.

బాహాబాహీ ముష్టాముష్టి వెనుగుటకు ముందు తన రౌతులకు కొంత విశ్రాంతి యవసరమయ్యెను. తురకదండు నాయకుడు దది చూచి రాజపుత్రులు పిరికిపడి వెనుకంజవేయుచున్నారనుకొని భ్రమపడి ఇదే సమయములో వారిపైబడి యోడించ వచ్చుననియు ముందుకుపోయి పోరుడనియు తురక రౌతుల కాజ్ఞయిచ్చెను.

శిలాతలముపై నాలుగువేల గుఱ్ఱముల డెక్కలు పడి నడచుటచేత ఆ శబ్దము మిన్నుప్రక్కలు మారు మ్రోగుచుండెను. ఇట్లు రభసముగా వచ్చిన తురక రౌతులపై తలపడి రాజపుత్రాశ్వికులు ఈటెలతోను, బల్లెములతోను పొడిచి ఖడ్గప్రహారములు చేసి, ముక్కలించి తరుముకొనిరాగా తురకరౌతులు వెనుకవెనుకకు పోవలసినవారైరి. బురుజుల దిగువ తురకలు రాగానే బాణప్రహారముచేత కోటలోని యోధులు చాలమంది తురకలను చంపివైచిరి.

మరికొందరు బురుజులమీదనుండి మహా శిలలను దొర్లించి గింజుకొనుటకైన నెడములేకుండ శత్రువులం జంపివైచిరి. ఇటు ముందునుంచి, వెనుక నుంచి తగులు దెబ్బల కోర్వలేక ముట్టడివేసిన తురకలదండు పోలోమని పారిపోయెను. కోట సింహద్వారము తెరువగానే విజయలక్ష్మిని వరించి ఉమేద్ సింగు తన అశ్వికవ్రాతముతో కోటలో ప్రవేశించెను.

కోటలోని సైనికులందరు జయజయధ్వానములతో "రక్షాభాయి"గారి పాదములపైబడి ఘనమైన స్వాగతమిచ్చిరి. మహారాజా మాన్సింగును, అతని సభికులును ఆనందబాష్పములతో నెదురు వచ్చిరి.

ఆ మాన్సింగతనిని కౌగలించుకొని ఎంతో కృతజ్ఞతతో గౌరవించెను. అరికొండ ప్రభువులను తీసికొనివచ్చి ఈ యుపద్రవమునుండి తప్పించిన మహా సాహసచరిత్రుడు బన్నాను, ఉమేద్ సింగు గారి దయదాక్షిణ్య శౌర్యధైర్యములను ఒక్కసారి కోటలోనివారందరు ప్రశంసించి శ్లాఘించిరి.

జలీమ్‌సింగును, అతని యోధులును విడుదలకు. వెళ్లినతరువాత ఫిరోజిషాహా తన విడిదిలకి వచ్చుసరికి నాటి ముచ్చటలు తెలియవచ్చెను. తనకిక

### — మొదటి చూపు —



"మొదటి చూపులోనే ప్రేమ అంకురించటంలో నీకు నమ్మకముందా?"

"నమ్మండి! మీ కారు, మీ పెద్ద భవంతి, మీ బ్యాంకు చెక్కుపుస్తకాలు, రవ్వల ఉంగరాలు, ఆ వెయ్యిరూపాయల రిస్టువాచీ చూసిన మొదటి చూపులోనే మీమీద నాకు అమితమైన ప్రేమ అంకురించడం, వివాహం చేసుకోవడం జరిగింది."

* ఆనందవాణి

జయము లభించదని నిరాశ పొడమి కాళ్లబేరమునకు వచ్చి రాజీనామా మాటలాడజొచ్చెను. "మీ ఇష్టదైవము సాక్షిగా నా జోలికిని, నా సేనల జోలికిని రామని ప్రమాణములు చేసినయెడల మేము మా దారిని పోదుము. మమ్ముల నట్లు పోనిండు" అని నవాబు అనెను. అందుకు రాజపుత్రు లొకంతయు యొప్పుకోలేదు. "మీ రిట్లు ఒప్పుకోకపోయిన పక్షమున నాగోరు కోటలో ప్రతి హిందూ ప్రాణిని ముందు జంపి, తరువాత మేము చచ్చెదము. లేక నేను కోరినప్రకారము మమ్ము నెమ్మదిగా పోనిచ్చినయెడల నేను గెలిచిన నాగోరుకూడ విడిచిపెట్టి మా దేశమునకు మేము పోయెద" మని ఫిరోజిషా వర్తమాన మంపెను.

చాలదూర మాలోచనలు జరిగిన తరువాత కొసకు ఫిరోజిషాను, అతని సైన్యమును నెమ్మదిగా గుజరాత్ పోవుట కెల్లరును సమ్మతించిరి. పోరు ముగిసెను. మఱునాడుదయమే ఫిరోజిషా యావత్తు సైన్యము తీసుకొని నెమ్మదిగా గుజరాత్ దారి పట్టెను. తురకదండు ముట్టడి వదలిపోవుచుండగా చూచి హిందువు లందరు నపరిమితానందభరితు లైరి.

ఈ పీడ వదలినందుకు మాన్సింగ్ మిక్కిలి సంతసించి ఉమేద్సింగును వేనోళ్ల కొనియాడి కృతజ్ఞత తెలిపెను. "నాయనా! ఉమేద్సింగూ! వయసునకు చిన్నవాడవే కాని శౌర్య ధైర్యములలో నీవు చాల పెద్దవాడవు. కష్టదశలోనుండి మేము కబురంపగనే కాదనక మహాసైన్యముతో అర్జునునివలె వచ్చి పోరుపడి యుద్ధమునం దద్భుత కౌశలము చూపి మా ప్రాణమానములు కాపాడినావు. నాయనా! సమస్తమును నీవు మాకిచ్చినవే, మేము నీకు తిరిగి ప్రత్యుపకృతి యేమి చేయగలము? నీకేమి కావలసినను తీసికొనుము, కాదనము" అని మాన్సింగు అరికొండ ప్రభునికి కృతజ్ఞత తెలిపెను.

ఉమేద్సింగు "మహారాజా! మిగిలినది నాకేమియు వద్దు. మీ కుటుంబమునకు మీ కోటకు మీ దేశమునకు కూడ పేరుప్రసిద్ధులు గూర్చిన మహోజ్వల రత్నమణిని కోరుచున్నాను." అనగానే మాన్సింగు తన కిరీటమున గొప్పగా మెఱయుచున్న వజ్రమును తీయబోయెను. ఉమేద్సింగు "మామగారూ! నేను కోరిన దా మణి గాదు. మీ కన్యామణి—పద్మా హస్త మభిలషించుచున్నాను" అనెను. "ఇంతకంటె నా, నాయనా, తగిన వరుని కిచ్చుటకంటె కన్యాజనకునకు కావలసిన దేమున్నది. నేను ధన్యుడను. మీవంటి జామాత దొరకుట నా అదృష్టము" అని వెంటనే వివాహము చాటింపంచెను.

నాగోరు, అరికొండ పట్టణములనుండి అనేకులు గోద్వారమునకు వచ్చిరి. ఈ యుద్ధమున తోడ్పడిన రాజపుత్రకుటుంబముల వారందరు వారివారి బంధుమిత్రులతో వివాహమున కాహ్వానింపబడిరి. దైవజ్ఞులు నిశ్చయించిన శుభముహూర్తమున మహావైభవముతో ఉమేద్సింగు పద్మాకన్యామణిని పరిణయమాడెను.

## దివ్యవాణి

★

ఇస్లాం మతం చాలా ఘనంగా వెలిగిన కాలం వుంది. అప్పు డామతానికి ఇప్పటివలె అసహన భావం లేదు. ప్రపంచమంతటా అది మన్నన పొందింది. పడమటి రాజ్యాలన్నీ ఇంకా చీకటిలో మగ్గిపోతున్న రోజులలో తూర్పున ఇస్లాం ఒక తారగా వెలిసి ప్రపంచానికి దారి చూపింది. ఇస్లాం మతం తప్పును ప్రోత్సహించేది కాదు. హిందువు లందరూ దానిని జాగ్రత్తగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే వారు కూడా నావలెనే దానిని గౌరవించడం నేర్చుకుంటారు. ఇస్లాం మతం మనదేశంలో కేవలం ఒక ఆవేశంగా పరిణమించిందంటే దానికి మనం కూడా కొంత వరకు కారణమే. హిందువులు తమ ఇంటిని తాము చక్కబెట్టుకోగలిగితే, ఇస్లాం కూడా తగినట్టే గౌరవప్రదంగా వ్యవహరిస్తుందని నా విశ్వాసం.

—గాంధీజీ

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras
and published by V. KALIDAS, at 13 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS, Associate Editors : Andra Seshagiri Rao B A Mudda Viswanadham